ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

బడుల్లో వసతులు కల్పించాలని ఎమ్మెల్యే 'మర్రి'కి వినతి

మల్కాజిగిరి,మార్చి 5: ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్ స్కూళ్లలో తాగునీరు, మరుగు దొడ్లు, పవర్ బోర్లను ఏర్పాటు చేయాలని కోరుతూ పీఆర్‌టీయూ నాయకులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ..స్కూళ్లలో మౌలిక వసతులు కల్పించడానికి ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి బడ్జెట్‌ను మంజూరు చేస్తామన్నారు. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ఇంగ్లిష్ మీడియంలో చదువులు పేదలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత టీచర్లపైన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న టీచర్లు

పీఆర్‌టీయూ అధ్యక్షుడు రామేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గోపాల్, సురేశ్, పాపిరెడ్డి, ఆంజేయులు గౌడ్, రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యసేవలు

పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లి క్యాంప్ కార్యాలయంలో స్వర్ణభారతి కాలనీకి చెందిన భిక్షపతి ప్రైవేటు దవాఖానలో చికిత్స కోసం మంజూరైన రూ.70వేల సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాలను మంగళవారం అతని బంధువులకు ఎమ్మెల్యే అందజేశారు.

ఒత్తిడి లేకుండా కార్మికులతో పనులు చేయించాలి

మేడ్చల్‌రూరల్: కంపెనీల్లో పని ఒత్తిడి లేకుండా యాజమాన్యాలు కార్మికులతో పనులు చేయించాలని ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మయూర కంపెనీ కార్మిక సంఘం జనరల్‌బాడి మీటింగ్‌లో ఆయన పాల్గొని.. కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కంపెనీకి కార్మికులే ప్రధానమని, వారు బాగుంటేనే కంపెనీలు మనుగడ సాధిస్తాయన్నారు. ఈ సందర్భంగా కంపెనీ కార్మిక నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులుగా బాలమల్లేశ్, నర్సింహా, సంయుక్త కార్యదర్శులుగా మధుసూదన్‌రెడ్డి, మల్లేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీను, కోశాధికారిగా ప్రసాద్ రావు, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

వైభవంగా రేణుక ఎల్లమ్మతల్లి కల్యాణం

నాగారంలోని ఎల్లమ్మతల్లి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 5 : నాగారం మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రేణుక ఎల్లమ్మదేవి కల్యాణంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు,ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి పీఅండ్‌టీ కాలనీలో..

పీర్జాదిగూడ: పీర్జాదిగూడ కార్పొరేషన్ మేడిపల్లి పీఅండ్‌టీ కాలనీలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ రేణుక కల్యాణం మంగళవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేయర్ వెంకట్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు హాజరై పూజలు చేశారు.

FORM-I
[See Rule 22 (8A) (vii)]
ELECTION NOTICE
Rc.No. 01/VP/2024-Elec **Dated: 05-03-2024**
The Additional Registrar/State Cooperative Election Authority (FAC), Telangana, Hyderabad has notified election to constitute the Managing Committe of "Defence Housing Cooperative Society (OR) Ltd., Regd. No. TB-662, Defence Colony, Malkajgiri, Medchal-Malkajgiri District vide Proc. Rc.No. 228/MDL/SCEA/2024, dated: 02-03-2024 fixing the date of poll on **19-03-2024** and the mode of election being Secret Ballot.

Schedule of Election

1	Filing of Nominations	09-03-2024, 11-03-2024 & 12-03-2024 (3) days. 11:00 AM to 3:00 PM	At the Seat of the Society
2	Scrutiny of Noninations	13-03-2019, 11.00 AM Onwards	
3	Withdrawal of Nominations	14-03-2024, 11.00 AM to 05.00 PM	
4	Publication of Final List of Valid Nominations	14-03-2024, After 05.00 PM	
5	Date & Time of Poll	19-03-2024, 09.00 AM to 03.00 PM	
6	Declaration of Results	19-03-2024, After Completion of Counting of Votes	

** Any additional information may be obtained from the Election Officer Cell No. 9701344552.
Sd/- V.Padma,
Assistant Registrar/Election Officer,
Defence Housing Coop. Society (OR) Ltd.,
TB-662 Defence Colony, Neredmet 'x' Roads, Malkajgiri,
Medchal- Malkajgiri District.

నేటి నుంచి కీసరగుట్టలో

బ్రహ్మోత్సవాలు

కీసర,మార్చి5: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలకు కీసరగుట్ట ఆలయం అందంగా ముస్తాబైంది. ఈనెల 6 నుంచి 11వ రకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయి. కలెక్టర్ గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, విజయేందర్‌రెడ్డిల నేతృత్వంలో జిల్లా యంత్రాంగం, దేవాదాయశాఖ అధికారులు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభోపేతంగా నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి దేవస్థానం ఆధ్వర్యంలో క్యూలైన్లు, బారి కేడ్లను ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి నరేందర్ తెలిపారు.

రేపు తాగునీటి సరఫరా బంద్

నేరేడ్‌మెట్, మార్చి 5: వాజ్‌పేయిన గర్‌లోని 11ఎంఎల్ సర్వీస్ లెవెల్ రిజర్వాయర్ క్లీనింగ్, మరమ్మతుల కారణంగా ఈనెల 7న తాగునీరు సరఫరా ఉండదని డీజీఎం భాస్కర్ ఓ ప్రకటనలో తెలిపారు. కాకతీయనగర్, వినాయకనగర్, భగత్‌సింగ్‌నగర్, కేశవనగర్, శ్రీకృష్ణనగర్, సీతారాంనగర్, దేవినగర్, సైనిక్‌నగర్, రాంబ్రహ్మనగర్, ఓల్డ్ నేరేడ్‌మెట్, తదితర కాలనీలకు తాగునీరు సరఫరా ఉండదని చెప్పారు.వినియోగదారులందరూ ఈ అంతరాయానికి సహకరించాలని డీజీఎం కోరారు.

ప్రజాపాలన దరఖాస్తులో తప్పులు లేకుండా సరిచేయండి

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 5 : గృహలక్ష్మి, మహాలక్ష్మి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను అన్‌లైన్‌లో తప్పులు లేకుండా సరిచేసి అర్హులకు లబ్ధిచేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలను అదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో అధికారులతో ప్రజాపాల దరఖాస్తులపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్, ఎంపీడీఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాల వద్దనే ఈ ప్రక్రియను కొనసాగించాలని, అన్‌లైన్‌లో అభ్యర్థి ఆధార్ నంబర్, కరెంట్ బిల్, యూఎస్‌సీ నంబర్, గ్యాస్ కనెక్షన్ కస్టమర్ ఐడీలను క్రాస్ చెక్ చేసి సవరించిన కరెక్షన్‌లను రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. దరఖాస్తు దారులు అధిక సంఖ్యలో ఉన్నచోట ఎండ తీవ్రంగా ఉన్నందున తాగునీరు, షామియానాలు వేయాలని సూచించారు. బోడుప్పల్, నిజాంపేట్, జవహర్‌నగర్‌లలో అధిక సంఖ్యలో దరఖాస్తుదారులు ఉంటారని, అవసరమైతే రెండు, మూడు

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్

కంప్యూటర్లను, ఆపరేటర్లను అందుబాటులో ఉంచాలని, ప్రజలు ఇబ్బందులు పడుకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అధికారులు, కమిషనర్లు, ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి జైలులో రేపు చింత చెట్ల వేలం

చర్లపల్లి, మార్చి 5 : చర్లపల్లి ఖైదీల వ్యవసాయక్షేత్రం(ఓపెన్ ఎయిర్ జైలు)ఆవరణలో ఉన్న చింత చెట్ల ఫలాలను సేకరించేందుకు వేలం పాట నిర్వహిస్తున్నామని జైలు అధికారులు ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 7 న ఉదయం పది గంటలకు వేలం పాట నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, మొత్తం 45 చింత చెట్లు వ్యవసాయక్షేత్రంలో ఉన్నాయని, సంవత్సర కాలం పాటు చింత చెట్ల సంరక్షణ బాధ్యతలు స్వీకరించి వాటి ఫలాలను పొందవచ్చని, ఆసక్తి ఉన్న రైతులు ఆధార్ కార్డు, రైతు గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీలతో ఒక గంట ముందు ఓపెన్ ఎయిర్ జైలు కార్యాలయానికి వచ్చి ధరావత్తుగా ఐదు వేలు చెల్లించి.. వేలం పాటలో పాల్గొనాలన్నారు. మిగతా వివరాలకు ఫోన్ నంబర్లు 868657 9797, 9966211175, 9949861984 లో సంప్రదించాలని కోరారు.

జింకులోపం, మొగిపురుగు

నివారణకు చర్యలు చేపట్టాలి

శామీర్‌పేట, మార్చి 5 : రైతులు వరి పంటలో జింకులోపానికి, మొగిపురుగు నివారణకు చర్యలు చేపట్టాలని రైతు శిక్షణ కేంద్రం రాజేంద్రనగర్ ఏవో కృష్ణవేణి అన్నారు. లాల్‌గడి మలక్‌పేట గ్రామంలో రైతులకు వివిధ పంటలపై అవగాహన కల్పించి.. వరిసాగు క్షేత్ర పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. వరి పంటలో జింకులోపం, మొగిపురుగు కనిపిస్తుందన్నారు. జింకు లోప నివారణకు జింక్ చిలామిన్ 500 గ్రాములు ఎకరానికి, మొగి పురుగు నివారణకు క్లోరంత్రనిలిప్రోల్ గుళికలు 4 కిలోలు లేదా కార్టప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 8 కిలోలు వాడుకోవాలని, యూరియాను దఫాలవారీగా చల్లుకోవాలని

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో కృష్ణవేణి

తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో రమేశ్, ఏఈవో సరోజ, రైతులు హరిశంకర్‌గౌడ్, భద్రయ్య, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం..

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 5: పేదలకు అండగా ఉంటానని నాగా రం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకు చెందిన బి.నాగ రాజు గౌడ్ అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతుండగా మంగళవారం ఆయనను పరామర్శించి రూ. 10 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కో-ఆప్షన్ సభ్యులు స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు..నిరసన

పీర్జాదిగూడ, మార్చి5: పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధి సర్వే నంబర్ 10, 11 ప్రభుత్వ స్థలం సాయిప్రియనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన నిర్మాణాలను జిల్లా, మండల రెవెన్యూ అధికారులు పోలీసుల బందోబస్తు సహాయంతో మంగళవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా బాధితులు కూల్చివేతలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అనంతరం మేడిపల్లి తాసీల్దార్ కార్యాలయం వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితమే పాట్లు కొనుగోలు చేశామని, ఎల్‌ఆర్‌ఎస్ కట్టుకుని పర్మిషన్లు సైతం తీసుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తూ, అక్రమ నిర్మాణాలని కూల్చివేతలకు సిద్ధపడి మమల్ని రోడ్డుపాలు చేసిందని బాధితులు ఆరోపించారు. ప్రభుత్వం పేదల పక్షాన నిలిచి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

తాసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సాయిప్రియనగర్‌కాలనీ బాధితులు

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

తాగునీటి సమస్యపై ఫిర్యాదులు స్వీకరిస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి, కమిషనర్ రామలింగం

బోడుప్పల్, మార్చి 5 : వేసవి సమీపిస్తుండటంతో బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో తాగునీటి సమస్య తీవ్రమవుతుంది. నగర మేయర్ సామల బుచ్చిరెడ్డి, కమిషనర్ రామలింగం మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కార్పొరేటర్ల నుంచి డివిజన్ల వారీగా ఫిర్యాదులు స్వీకరించారు. నూతన పైపులైన్, పైపులైన్ లీకేజీలు, వాటర్ మెన్ల నిర్లక్ష్యంపై ప్రత్యేకంగా చర్చించారు. మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని మేయర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, వాటర్ వర్క్స్ అధికారులు, కోఆప్షన్ సభ్యులు,సిబ్బంది ఉన్నారు.

నాచారం పారిశ్రామికవాడలో

అగ్నిప్రమాదం

ఉప్పల్, మార్చి 5 : నాచారం పారిశ్రామికవాడలో అగ్నిప్రమాదం జరిగింది. నాచారంలోని శ్రీకర పెప్టిసైడ్ పరిశ్రమలో సోమవారం రాత్రి మంటలు చెలరేగడంతో స్థానికులు ఆందోళనకు గురైనారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఆరు ఫైరింజన్లతో ఘటన స్థలానికి చేరుకుని..మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. షార్ట్‌సర్క్యూట్‌తోనే అగ్నిప్రమాదం జరి గి ఉండవచ్చని భావిస్తున్నారు. భారీ గా ఆస్తినష్టం జరిగినట్లు తెలుస్తుంది. ఘటనా స్థలాన్ని ఫైర్‌సేఫ్టీ ఆఫీసర్ నాగేశ్వర్ రావు పరిశీలించి.. విచారణ చేపట్టారు

15వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యవర్గం

జవహర్‌నగర్, మార్చి 5: జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని 15వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా నాటం కామాక్షి ఎన్నికయ్యారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో మహిళా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా నాటం కామాక్షి, ఉపాధ్యక్షులుగా జపాల నవనీత, మార్కుల సుకన్య, ప్రధాన కార్యదర్శిగా సింధు, కమిటీ సభ్యులు రేణుక, శ్యామల, సుష్మా, లావణ్య, అనసూయ, విజయలక్ష్మిని ఎన్నుకున్నారు.

కొడుకుతో సహా తల్లి అదృశ్యం

మేడ్చల్,మార్చి5: కొడుకుతో సహా గృహిణి అదృశ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జరిగింది. ఎస్సై మురళీధర్ కథనం ప్రకారం... నర్సింహ, చిన్నతల్లి దంపతులు మేడ్చల్ రైల్వేగేట్ సమీపంలోని ఎల్లమ్మ తోట వద్ద ఉన్న గుడిసెల్లో నివాసం ఉంటున్నారు. చిన్నతల్లి(26) ఈనెల8న అర్ధరాత్రి తర్వాత తన మూడు నెలల కొడుకు వెంకటాద్రినాయుడితో పాటు ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఆమె కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

ఆర్టీసీ సిబ్బందికి సన్మానం

మేడ్చల్, మార్చి 5: సికింద్రాబాద్ రీజియన్ త్రైమాసిక ప్రగతి చక్రం పురస్కారాలు మేడ్చల్ డిపోలో మంగళవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా విచ్చేసి మెరుగైన పనితీరును కనబర్చిన కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్‌లను సన్మానించారు.

మహిళా సంక్షేమమే ధ్యేయం:ఎమ్మెల్యే

చర్లపల్లి, మార్చి 5 : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని అణుపురం కమ్యూనిటీ హాల్‌లో అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా అంతర్జాతీయ దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని మహిళల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించి.. వారిని అభినందించి.. వివిధ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రామారావు, పజ్జూరి పావనీమణిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అనుముల నర్సింహారెడ్డి, నేమూరి మహేశ్‌గౌడ్, మల్కా రమాదేవి, అభయ అసోసియేషన్ సభ్యురాలు సుచిత్రారెడ్డి, శేషు, పద్మ, అపర్ణా, ఇందిరా, తులసీ, అలివేణి, భాను, కృష్ణవేణి, లక్ష్మితో పాటు వందలాది మహిళలు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో...

మల్లాపూర్: మహిళా సంక్షేమం కోసం తన వంతు కృషి చేయనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మల్లాపూర్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్‌లతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం మహిళలు, కార్పొరేటర్లతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మదన్, ఆర్‌పీ సుజాత, వాసు, జగన్, లంబు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ డివిజన్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవంలో కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్ తదితరులు

నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

కాప్రా: వేసవిలో ఉప్పల్ నియోజకవర్గంలో నీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. మంగళవారం ఖైరతాబాద్‌లోని జలమండలి కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్‌రెడ్డిని ఎమ్మెల్యే కలిసి ఉప్పల్‌లో నీటి సమస్యలపై చర్చించారు. వాటి పరిష్కారానికి డివిజన్‌కు రూ.కోటి మంజూరు చేయాలని, నీటి సరఫరా, డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు ఆయనకు వినతిపత్రం ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎండీ.. సమస్యల పరిష్కారానికి తప్పక కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, గీతా ప్రవీణ్‌ముదిరాజ్, జెర్రిపోతుల ప్రభుదాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

మేడ్చల్, మార్చి 5: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...మేడ్చల్ రైల్వే స్టేషన్ సమీపంలోని అండర్ బ్రిడ్జి వద్ద ఈనెల 3న ఓ వ్యక్తి(35-40) అపస్మారక స్థితిలో పడి ఉండగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు అతడిని గాంధీ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

గుండెపోటుతో కార్మికుడు..

మేడ్చల్, మార్చి 5 : గుండెపోటుతో ఓ కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మురళీధర్ కథనం ప్రకారం ...దుండిగల్ ఎస్సీ కాలనీకి చెందిన రాజు(45) మంగళవారం మేడ్చల్ పారిశ్రామికవాడలోని ఓ కంపెనీలో సెంట్రింగ్ పని కోసం వచ్చాడు. మధ్యాహ్నం గుండెనొప్పితో అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడి భార్య సంధ్యారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై మురళీధర్ తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి..

మేడ్చల్, మార్చి 5: చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మెడిసిటీ దవాఖానలో జరిగింది. ఎస్సై మురళీధర్ కథనం ప్రకారం...శామీర్‌పేటలో నివాసం ఉండే వల్లపు సాంబయ్య (39) కు మంగళవారం ఛాతిలో నొప్పి రావడంతో ఘనపూర్‌లోని ఓ హాస్పటల్‌కు తీసుకువచ్చారు. అక్కడ చికిత్స పొందుతూ గుండెపోటు వచ్చి మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

గ్రంథాలయానికి చేయూతనీయండి..


జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్యకు వినతిపత్రాన్ని అందజేస్తున్న నాగారంచైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 5 : నాగారంలో సొంత నిధులతో నిర్మించిన గ్రంథాలయానికి చేయూత నీయాలని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి కోరారు. ఈ మేరకు మం గళవారం ఆయన.. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్యను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. గ్రంథాలయాన్ని నిర్మించి ఏండ్లు గడుస్తున్నా నిధులు లేక పుస్తకాలు ఏర్పాటు చేయలేదని, పుస్తకాలు లేక విద్యార్థులు, యువత ఇబ్బందులు పడుతున్నారని చంద్రారెడ్డి వివరించారు. పుస్తకాల కొనుగోలు, దిన పత్రికలకు నిధులు అందజేయాలని ఆయన కోరారు.

ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

రికార్డులను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ విజయేంద్ర రెడ్డి

మేడ్చల్, మార్చి5: ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేంద్ర రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ జరుగుతున్న సందర్భంగా ఆయన మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన.. సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాల పనితీరు రికార్డులను పరిశీలించి.. వివరాలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యాదవ మహాసభ జాతీయ కార్యదర్శిగా రమేశ్‌యాదవ్

మల్లాపూర్,మార్చి5:అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శిగా ఐలబోయిన రమేశ్‌యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో జాతీయ ప్రధాన కార్యదర్శి రాజబోయిన లక్ష్మణ్‌యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు బద్దుల బాబూరావుయాదవ్‌ల చేతుల మీదుగా రమేశ్‌యాదవ్ నియామక పత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేందర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శులు మల్లేశ్‌యాదవ్, శ్రీహరియాదవ్, శ్రీనివాస్‌యాదవ్, మహేందర్‌యాదవ్, ప్రశాంత్‌యాదవ్, మణియాదవ్, రాములుయాదవ్, ఐలయ్యయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

కీసర: కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ రాష్ట్ర ప్లానింగ్ కమిటీ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి,రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్,ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్‌కు ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఆలయ చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్తలు

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు మృతి

మల్కాజిగిరి,మార్చి 5: ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్ కథనం ప్రకారం.. సంజీవరెడ్డి గార్డెన్ వద్ద నివసిస్తున్న సురకంటి శంకర్(29) మార్కెటింగ్ ఉద్యోగం చేస్తున్నాడు. ఇతనికి భార్య సోని ఉంది. ఐదు నెలల క్రితం ఉద్యోగం పోయింది. మరో ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నా.. దొరకకపోవడంతో ఆర్థికం ఇబ్బందులు ఎక్కువ య్